

మిగితా వివరాలు 2 లో

మాజీ ప్రధాని చనిపోతే వేడుకలా..?

రాహుల్ గాంధీ వియత్నాం పర్యటనపై రాజకీయ దుమారం!

తెలంగాణ జీవగడ్డ

ఎడిటర్: మోటపలుకుల వెంకట్

డిజిటల్ పత్రిక

తెలంగాణ ఎడిషన్ | శనివారం 30-12-2024 | పేజీలు : 04



యోగీ ఇంటి కింద శివలింగం? తవ్వి తీయాలనే డిమాండ్లు..! 2

నిరుద్యోగులకు డీట్.. సీఎం రేవంత్ రెడ్డి అదిరిపోయే శుభవార్త!! 2


# కాంగ్రెస్‌కు ఊపిరిపోసిన ఏడాది

## పార్లమెంట్లోనూ జోష్..!



హైదరాబాద్ : 014 ఎన్నికల్లో కేంద్రంలో ఓటమి తర్వాత పూర్తిగా కుందేలైన కాంగ్రెస్ పార్టీకి ఈ ఏడాది మాత్రం ఊపిరి పోసింది.. పదేళ్ల విరామం తర్వాత లోక్ సభ ఎన్నికల్లో భారీ విజయాలతో పార్లమెంట్ లో ఉనికి చాటుకోవడంతో పాటు విపక్ష నేతగా రాహుల్ గాంధీ ఎంపిక కావడం, ఒకేసారి పార్లమెంట్ లో ముగ్గురు గాంధీల ప్రాతినిధ్యం కనిపిస్తుండటం.. ఇలా ఎటు చూసినా ఈ ఏడాది కాంగ్రెస్ పార్టీకి బాగా కలిసి వచ్చింది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ఈ ఏడాది సాధించిన విజయాలను ఓసారి చూద్దాం..కాంగ్రెస్ పార్టీ ముక్త్ భారత్ తెస్తామంటూ కేంద్రంలో ఒకప్పుడు బీరాలు పలికిన ప్రధాని మోడీ, అమిత్ షాలకు ఈ ఏడాది బిగ్ షాక్ ఇచ్చింది. లోక్ సభ ఎన్నికల్లో ఎలాంటి అంచనాలు లేకుండా బరిలోకి దిగిన కాంగ్రెస్ పార్టీ ఇండియా కూటమిలోని మిత్రులతో కలిసి బీజేపీని పలుచోట్ల మట్టికరిపించింది. కీలకమైన యూపీలో సగానికి పైగా ఎంపీ సీట్లను కైవసం చేసుకోవడంతో పాటు తన పాత కంచుకోటలు అమేథీ, రాయ్ బరేలీ సహా పలు చోట్ల సత్తా చాటుకుంది. రాహుల్ గాంధీ పోటీ చేసిన రెండు సీట్లు రాయ్ బరేలీ, వాయనాడ్ లోనూ ఘన విజయాలు సాధించారు. దీంతో ఇండియా కూటమి నాయకుడిగా విపక్ష నేతగా మారారు. దీంతో ఇప్పుడు పార్లమెంట్ చరిత్రలోనే ఎప్పుడూ లేనంత బలమైన ప్రతిపక్షంగా ఇండియా కూటమిని మార్చడంలో కాంగ్రెస్ వ్యూహం సక్సెస్ అయింది. అంతే కాదు కాంగ్రెస్ నుంచి తొలిసారి ముగ్గురు గాంధీలు రాహుల్, ప్రియాంక, సోనియా తొలిసారి పార్లమెంట్ లో ఉన్నారు. రాహుల్ రాయ్ బరేలీతో పాటు వాయనాడ్ లోనూ గెలిచిన నేపథ్యంలో వాయనాడ్ ను వదులుకుని ఉప ఎన్నికల్లో చెల్లెలు ప్రియాంకను గెలిపించుకున్నారు. అలాగే రాయ్ బరేలీని వదిలేసిన సోనియా గాంధీ రాజ్యసభ ఎంపీగా మారారు. దీంతో పార్లమెంట్ ఉభయసభల్లోనూ గాంధీల ప్రాతినిధ్యం కనిపిస్తోంది. ఇది కాంగ్రెస్ శ్రేణులకు బిగ్ బూస్ట్ గా మారింది. ఇప్పుడు కాంగ్రెస్ ను పరిగణనలోకి తీసుకోకుండా కేంద్రం జమిలి సహా ఏ కీలక నిర్ణయం తీసుకునే పరిస్థితి లేదు.

# అల్లు అర్జున్ కు నాంపల్లి కోర్టులో చుక్కెదురు!



హైదరాబాద్ : సంధ్య థియేటర్లో జరిగిన తొక్కిసలాట ఘటనలో రేవతి అనే మహిళ చనిపోవడంతో అల్లు అర్జున్ పైన కేసు నమోదైన విషయం తెలిసిందే. ఆ తర్వాత అల్లు అర్జున్ ను అరెస్ట్ చేయడం పోలీసులు కోర్టు ముందు హాజరు పరచటం, కోర్టు 14 రోజుల రిమాండ్ విధించడంతో అల్లు అర్జున్ ను చంచల్ గూడా జైలుకు తరలించారు.ఆ తర్వాత మధ్యంతర బెయిల్ తీసుకున్న అల్లు అర్జున్ చంచల్గూడా జైలు నుంచి బయటకు వచ్చారు. ప్రస్తుతం రెగ్యులర్ బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ మళ్లీ కోర్టును ఆశ్రయించారు. అయితే తాజాగా అల్లు అర్జున్ కు నాంపల్లి కోర్టులో చుక్కెదురైంది. అల్లు అర్జున్ రెగ్యలర్ బెయిల్ పిటీషన్ పై తీర్పు వాయిదా పడింది.తీర్పు వాయిదా వేసిన జడ్జి సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో నమోదైన కేసులో తనకు రెగ్యులర్ బైలు మంజూరు చేయాలని కోరుతూ నాంపల్లి కోర్టులో పిటిషన్ దాఖలు చేసిన అల్లు అర్జున్ పిటిషన్ పైన నేడు విచారణ జరిగింది. దీనిపై విచారణ చేపట్టిన జడ్జి తీర్పును వచ్చే నెల మూడవ తేదీకి వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. నేడు కౌంటర్ దాఖలు చేసిన పోలీసులు అయితే గత విచారణలో భాగంగా కౌంటర్ దాఖలు చేసేందుకు జడ్జిని సమయం కోరిన పోలీసులు ఈరోజు కౌంటర్ పిటిషన్ దాఖలు చేశారు. అల్లు అర్జున్ బెయిల్ కోసం అల్లు అర్జున్ తరపు నాయవాది, బెయిల్ ఇవ్వొద్దని ప్రభుత్వం తరపు న్యాయవాది వాదనలు వినిపించారు. ఈ క్రమంలో నిరుపక్షాల వాదనలు విన్న కోర్టు తీర్పును వచ్చేనెల మూడవ తేదీకి వాయిదా వేసింది.

# సీఎం రేవంత్ ప్రతిపాదనకు కేటీఆర్ మద్దతు..!!



హైదరాబాద్ : మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కు తెలంగాణ శాసన సభ సంతాపం తెలిపింది. ప్రత్యేకంగా జరిగిన అసెంబ్లీ సమావేశంలో సీఎం రేవంత్ దివంగత ప్రధాని మన్మోహన్ సంతాప తీర్మానం ప్రవేశ పెట్టారు. మన్మోహన్ సింగ్ చేసిన సేవలను సీఎం రేవంత్ గుర్తుచేసుకున్నారు. ఆర్థిక సంస్కరణల రూపకల్పి మన్మోహన్ సింగ్ అని కొనియాడారు. భారతరత్న ఇచ్చి గౌరవించాలని రేవంత్ డిమాం డ్ చేసారు. సీఎం రేవంత్ ప్రతిపాదించిన తీర్మానానికి కేటీఆర్ సహా ఇతర పక్షాలు మద్దతు ప్రకటిం చాయి. ఫైనాన్స్ డిస్ట్రిక్ట్ లో మన్మోహన్ విగ్రహం ఏర్పాటు చేస్తామని రేవంత్ ప్రకటించారు.దివంగత ప్రధాని మన్మోహన్ కు నివాళి అర్పిస్తూ.. సీఎం రేవంత్ అసెంబ్లీలో ప్రత్యేకంగా తీర్మానం ప్రతిపాదించారు. అందులో మన్మోహన్ సేవలను కొనియాడారు. మన్మోహన్ సింగ్ దేశానికి విశిష్ట సేవలందించారు. కేంద్ర ఆర్థిక శాఖ సలహాదారుగా,ఆర్బీఐ గవర్నర్‌గా, ప్రణాళిక సంఘం డిప్ యూటీ చైర్మన్‌గా, కేంద్ర ఆర్థిక మంత్రిగా, ప్రధానిగా సేవలందించారని పేర్కొన్నారు. ప్రధానిగా పదేళ్లు అద్భుతమైన పాలన అందించారని కీర్తించారు. ఆయన మరణం దేశానికి తీరని లోటుగా రేవంత్ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రానికి మన్మోహన్ ఆత్మబంధువని ... తెలంగాణతో ఆయన బంధం విడదీయరానిదని రేవంత్ కొనియాడారు.తెలంగాణ కు రాష్ట్ర హోదా కల్పించిన మానవతావాదిగా పేర్కొన్నారు. తెలంగాణ ప్రజల గుండె ల్లో మన్మోహన్ స్థానం శాశ్వతమని చెప్పుకొచ్చారు. ఆయనకు భారతరత్న ఇచ్చి గౌరవించాలిని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. తెలంగాణలో మన్మోహన్‌ను విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నట్లు అసెంబ్లీ వేదికగా ముఖ్యమంత్రి ప్రకటించారు. మన్మోహన్ పైన రేవంత్ ప్రతిపాదించిన తీర్మానం కు బీఆర్ఎస్ మద్దతు ప్రకటించింది. మన్మోహన్ సింగ్ గొప్పతనం, సామర్థ్యం, జ్ఞానాన్ని ముందుగా గుర్తించిన వ్యక్తి తెలంగాణ బిడ్డ పీవీ నరసింహారావు అని కేటీఆర్ పేర్కొన్నారు. మన్మోహన్ సింగ్ హాయాంలోనే తెలంగాణ ఏర్పడిందని తెలిపారు. కేంద్రంలో ఓబీసీ శాఖను ఏర్పాటు చేయాలని మన్మోహన్ సింగ్‌ను కేసీఆర్ కోరారని గుర్తుచేశారు.

# తెలంగాణలో క్రైం రేట్ పెరిగింది..

## సీఎం రేవంత్‌పై కవిత ధ్వజం

మహిళలకు రాష్ట్రంలో రక్షణ లేదు

జిల్లాలో ఇసుక అక్రమ వ్యాపారం..

గుట్కా దందా యథేచ్ఛగా సాగుతోంది

తెలంగాణ యూనివర్సిటీకి వెంటనే నిధులు విడుదల చేయాలని డిమాండ్

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



నిజామాబాద్: తెలంగాణ రాష్ట్రంలో క్రైం రేట్ పెరిగింది.. శిక్షలు తగ్గాయని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆరోపించారు. క్రైం రేటు పది శాతం పెరిగిందన్నారు. పోలీసులు కాంగ్రెస్ నాయకుల చుట్టూ తిరగడం తప్ప ఏమీ చేయడం లేదని ధ్వజమెత్తారు. జిల్లాలో ఇంత పెద్ద నాయకులు ఉండి ఏం లాభమని.. బీజేపీ ఎమ్మెల్యేలను పని చేయనీయడం లేదని ఫైర్ అయ్యారు. ఇవాళ(సోమవారం) నిజామాబాద్‌లో కవిత పర్యటించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ... మాజీ సీఎం కేసీఆర్ ప్రజలను కళ్లల్లో పెట్టుకుని చూసుకున్నారని చెప్పారు. ప్రజలను మభ్య పెట్టి కల్లబొల్లి మాటలతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. నిజామాబాద్ జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి ఎప్పుడు వస్తారో తెలియదని మండిపడ్డారు. ఆరు నెలల నుంచి పోలీస్ కమిషనర్ ఇక్కడ లేరని చెప్పారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క రైతు కూలీలకు రైతు భరోసా ఇస్తామన్నారని.. ఇంతవరకు ఎవరికీ రాలేదని కవిత అన్నారు.మహిళలకు రాష్ట్రంలో రక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో ఇసుక అక్రమ వ్యాపారం.. గుట్కా దందా యథేచ్ఛగా సాగుతోందన్నారు. తెలంగాణ యూనివర్సిటీకి వెంటనే నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. బోధన్ నిజాం షుగర్ ఫ్యాక్టరీని తెరిపిస్తామని చెప్పిన వారు కమిటీల పేరిట కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు. మహేష్ కుమార్ గౌడ్ పీసీసీ అధ్యక్షుడిగా

# మరో భారీ ప్రాజెక్ట్‌కు ఏపీ ప్రభుత్వం రూపకల్పన



అమరావతి : ఏపీ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కీలక ప్రకటన చేశారు. ఏపీలో పలు ప్రాజెక్ట్‌లను ఏర్పాటు చేయడానికి సీఎం చంద్రబాబు రూపకల్పన చేస్తున్నారు. ఇందులో భాగంగానే ఏపీకి మరో రూ. 1,82,162 కోట్ల పెట్టుబడులు రానున్నాయి. పెట్టుబడులు ఏపీకి రావడం వల్ల 2,63,411 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దొరకనున్నాయి క్లీన్ ఎనర్జీ పాలసీతో ఏపీకి పలు సంస్థలు క్యూ కడుతున్నాయి. సమావేశంలో పెట్టుబడులకు సీఎం చంద్రబాబు ఆమోదం తెలిపారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. ప్రపంచమంతా ఇప్పుడు గ్రీన్ ఎనర్జీవైపు పయనిస్తుందని తెలిపారు. ఏపీ ఆ దిశగా ఆలోచనలు చేయాల్సి ఉందన్నారు. యూనిట్ విద్యుత్ ధర రూ. 5.18 నుంచి రూ. 4.80కు తగ్గించడం లక్ష్యమని చెప్పారు. యూనిట్ విద్యుత్ ధర తగ్గించేందుకు వినూత్న యోచనలు తీసుకుంటున్నట్లు చెప్పారు. వచ్చే ఐదేళ్లలో విద్యుత్ రంగంలో వినూత్న మార్పు చూస్తారని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఏపీలో ప్రజాభిప్రాయానికి తగ్గట్టే పాలన ఉంటుందని తెలిపారు. అధికారులు తమ పనితీరుతో ప్రజలను మెప్పించాలని సీఎం చంద్ర బాబు సూచించారు.

# డ్రగ్స్ క్రయవిక్రయాలకు భయపడాల్సిందే!

మత్తుమందు దొరకని రాష్ట్రంగా తెలంగాణ

9.87% పెరిగిన క్రైమ్.. రికవరీలు అద్భుతం

పక్కా వ్యూహంతో సైబర్ నేరాలకు అడ్డుకట్ట

హైదరాబాద్ : "తెలంగాణలో డ్రగ్స్ అమ్మాలన్నా.. కొనాలన్నా భయపడేలా.. పట్టుబడితే శిక్ష తప్పదనేలా చర్యలు తీసుకుంటున్నాం. డ్రగ్స్ రహితంగా.. మత్తుమందు దొరకని రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు కృషిచేస్తున్నాం" అని డీజీపీ జితేందర్ స్పష్టం చేశారు. ఈ ఏడాది మొత్తం 1,942 డ్రగ్స్ కేసుల్లో 4,682 మందిని అరెస్టు చేశామని, రూ. 142.95 కోట్ల విలువైన మత్తుపదార్థాలను సీజ్ చేశామని గుర్తుచేశారు. ఈ కేసుల్లో నిందితులకు చెందిన రూ. 55.8 కోట్ల ఆస్తులను స్వాధీనం చేసుకున్నామన్నారు. ఆదివారం ఆయన రాష్ట్ర వార్షిక నేర నివేదికను విడుదల చేశారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ.. మావోయిస్టుల కట్టడికి, సైబర్ నేరాల నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. "సైబర్ నేరాల్లో డబ్బు పోగొట్టుకున్న

# మన్మోహన్ సింగ్ భారత రత్నకు అర్హులే..: కేటీఆర్



హైదరాబాద్: దివంగత మాజీ భారత ప్రధాని మన్మోహన్ సింగ్ మృతికి సంతాపం తెలపడానికి సోమవారం శాసనసభ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసింది. తెలంగాణ ఏర్పాటుకు ప్రధానిగా మన్మోహన్ సింగ్ చొరవ తీసుకున్నందుకు కృతజ్ఞతగా అసెంబ్లీలో నివాళులర్పించాలని ప్రభుత్వం నిర్ణయించింది.